క్లుప్తంగా

యువత క్రీడల్లో రాణించాలి



పోటీలు ప్రారంభిస్తున్న వసంతరావు

వజ్రపుకొత్తూరు: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు, సర్పంచ్ గౌరకల వసంతరావు అన్నారు. మండలంలోని చిన్నమురహరిపురం గ్రామంలో నేను సైతం యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 30 జట్లు కబడ్డీలో పాల్గొన్నాయి. కార్యక్రమంలో పీఎంపురం గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షుడు కళిశెట్టి గోపాల్, సచివాలయ కన్వీనర్ గౌరకల రామారావు, అగ్నికుల క్షత్రియ సంఘం మండల అధ్యక్షుడు వై.భాస్కరరావు, ఇల్లుమల్ల చలపతిరావు, దాసు, గ్రామ పెద్దలు ఎ.కుసవన్న, గన్నెయ్య, ఇల్లుమల్లు పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

వానప్రస్థాశ్రమం సందర్శన



లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కంచిలి: మండలంలోని మండపల్లి గ్రామంలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వానప్రస్థాశ్రమాన్ని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ శుక్రవారం సందర్శించారు. ఇప్పటికే ఆ ఆశ్రమం ఆవరణలో ఉద్దానం ప్రాంత నిరుపేద ప్రజల వైద్య సేవల కోసం ఉద్దానం మెడికల్ సెంటర్ ఏర్పాటుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ముందుకెళ్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన ఆయనకు సంస్థ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు.

వీల్‌చైర్ వితరణ

వజ్రపుకొత్తూరు: మండలంలోని చిన డోకులపాడుకు చెందిన రెయ్యి శారద అంగవైకల్యంతో ఎనిమిదేళ్లుగా మంచానికే పరిమితమైంది. దీంతో ఆమెకు ఉద్దానం హెల్పింగ్ సొసైటీ సభ్యులు రూ.10 వేలు విలువ చేసే వీల్‌చైర్‌ను ఆమె ఇంటికి వెళ్లి శుక్రవారం అందజేశారు. ఆమెను ప్రభుత్వం ఆదుకోవాలని సచివాలయంలో వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో వినోద్, జోగారావు, రిషి, పాపారావు, కామరాజు, తేజ, శ్యామ్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవం నేడు

వజ్రపుకొత్తూరు: మండలంలోని పూడి జగన్నాథపురం గ్రామంలో సువర్చలా సహిత అభయాంజనేయ స్వామి కల్యాణోత్సవాన్ని శనివారం నిర్వహించనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో నిర్వాహకులు తెలియజేశారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం



రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు సిద్ధమవుతున్న క్రీడాకారులతో దాతలు

ఇచ్ఛాపురం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు సిద్ధమవుతున్న 5గురు క్రీడాకారులకు స్థానిక ఫిజికల్ డైరెక్టర్ జి.వినోదిని, వ్యాపారవేత్త బత్తుల వెంకటరమణ క్రీడా దుస్తులతో పాటు ప్రయాణ ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో జోన్-1 వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కె.పద్మనాభం రెడ్డి, స్విమ్మింగ్ కోచ్‌లు బత్తుల రామారావు, శ్రీనివాస్ పూండి, టి.గణేష్, వ్యాయామ ఉపాధ్యాయులు వజీర్ అహ్మద్, షాజన్, నర్సుయాదవ్‌రావు, జోగేష్, కృష్ణయ్య, మదీన తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

టెక్కలి రూరల్: మేజర్ పంచాయతీ పరిధి చేరివీధి, సొగ్గాడిపేట, గందగోలం వీధుల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత విశిష్టతను శుక్రవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహిత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల గ్రంథాలను పంపిణీ చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ వార్డు సెక్రటరీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది. అధ్యక్షుడిగా గాలి ముకుందరావు, కార్యదర్శిగా హేమ శంకర్‌తో పాటు కార్యవర్గం కమిషనర్ రాజగోపాలరావు ఆధ్వర్యంలో ఎన్నికైంది.

పారిశుద్ధ్య పనులు

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని గరుడభద్ర పంచాయతీ పరిధి టి.గడూరు, మఠ్రిపాడు, హరిజనపేట, గరుడభద్ర గ్రామాల్లో సర్పంచ్ గూడ గిరిజ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు శుక్రవారం చేపట్టారు. చెత్తను తొలగించి డంపింగ్ యార్డ్‌కు తరలించారు. పనులను వైఎస్సార్‌సీపీ నాయకుడు గూడ ఈశ్వరరావు, సచివాలయ సిబ్బంది పర్యవేక్షించారు.



గోదాదేవి ప్రదానం సారెను ఆలయానికి తీసుకెళ్తున్న మహిళలు

నేత్రపర్వం... గోదాదేవి ప్రదానం

కవిటి: నెల రోజులుగా జరుగుతున్న ధనుర్మాస దీక్షల్లో భాగంగా గోదారంగనాథుల కల్యాణోత్సవానికి కవిటి పట్టాభిరామాలయంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. కల్యాణ వేడుకలో ప్రదానం క్రతువును ఆలయ అనువంశిక అర్చకులు కందాళ పద్మానాభయోగానందస్వామి పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహించారు. ఆలయంలో కోట్నం దంపు ఉత్సవాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రంగనాథునితో కల్యాణానికి గోదాదేవిని పెండ్లి కూతురుగా చేసి పట్టువస్త్రాలు, సారె, చీరలు, పండ్లు తదితర సామగ్రితో పెద్దసంఖ్యలో శోభాయాత్రను మేళతాళాలతో నిర్వహించారు. గోదాదేవి, శ్రీకృష్ణుని వేషధారణలో బాలబాలికలు అలరించారు.



కోట్నం దంపు ఉత్సవంలో మహిళలు



గోదాదేవి, శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు



గోదాదేవి కల్యాణానికి పుట్టింటివారు ఇస్తున్న ప్రదానం సామగ్రి

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ వెంకటరావు



మందస: మాట్లాడుతున్న ఏఏబీ చైర్మన్ కామేశ్వరరావు



ఇచ్ఛాపురం రూరల్: సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

మందస: రైతుల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని మండల అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ సనపల కామేశ్వరరావు అన్నారు. రైతులతో మందసలో వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, ఎంఆర్‌ఐ సవర చిన్నారావు, వ్యవసాయ విస్తరణాధికారి బల్లు జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

కోటబొమ్మాళి: ఆర్‌బీకేల్లో ధాన్యం కొనుగోలులో నెలకొన్న సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని, రైతులకు మరింత మేలు జరిగేలా కృషి చేయాలని జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు అన్నారు. స్థానిక ఏవో కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ధాన్యం సేకరణలో టార్గెట్ పూర్తయ్యిందని, అదనంగా సేకరించేందుకు కలెక్టర్‌కు నివేదించినట్లు వ్యవసాయశాఖ ఏడీ రవిప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో ఏవో గోవిందరావు, సీఎస్‌డీటీ రాము పాల్గొన్నారు.

సమన్వయం కీలకం

కవిటి: రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న నేపథ్యంలో వ్యవసాయ అనుబంధ శాఖల సమన్వయం కీలకమని మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దువ్వు కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యాన, వ్యవసాయ తదితర శాఖల సిబ్బందితో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఉద్యానశాఖ ద్వారా అందిస్తున్న పథకాలపై హెచ్‌వో పోలాకి మాధవీలత వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, పీఏసీఎస్ చైర్మన్ దేవరాజ్‌సాహు, డిప్యూటీ తహసీల్దార్ పడాల రామచంద్రరరావు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ బి.శిరీషా, వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ సహాయకులు బెందాళం వెంకటేశ్వరరావు, పి.నీలాచలం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు చర్యలు

నందిగాం: రైతుల వద్ద నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏవో శ్రీకాంత్‌వర్మ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామమూర్తి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రాజారావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నందిగాం శ్యాంసుందరరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు చిన్ని జోగారావుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

ఇచ్ఛాపురం రూరల్: రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తామని మండల సీనియర్ వ్యవసాయాధికారి పిరియా శ్రీదేవి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని అధ్యక్షుడు దక్కత సూకయ్యరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్ఛాపురం మండలంలో ఒకే ధాన్యం సేకరణ కేంద్రానికి అనుమతి ఇవ్వడంతో ఆ మిల్లుకు టార్గెట్ పూర్తయిందని, మరో మిల్లుకు అవకాశం ఇవ్వాలని కోరారు. సమావేశంలో మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సాడి గురుమూర్తి, కొణతాల యోగీ, బాగ మోహనరావు, మాజీ సర్పంచ్ చంద్రయ్య, ఉప్పాడ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

4 వేల టన్నుల ధాన్యం సేకరణ

సోంపేట: మండలంలో ఇప్పటివరకు సుమారు 4వేల టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ సహాయ సంచాలకుడు కె.జగన్మోహనరావు అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ధాన్యం సేకరణ వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో ఇరిగేషన్ ఏఈ సూర్యప్రకాష్, విద్యుత్‌శాఖ సహాయ ఇంజినీర్ వెంటకరమణమూర్తి, సలహా మండలి సభ్యులు బుద్దాన లోకనాథం, గోకర్ల ధర్మారావు, బట్టి మాదవరావు తదితరులు పాల్గొన్నారు.



నందిగాం: మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీరామమూర్తి



సోంపేట: సమావేశం నిర్వహిస్తున్న అధికారులు



కవిటి: మాట్లాడుతున్న వ్యవసాయాధికారి ప్రసాద్

కొలిక్కి వచ్చిన సమస్య

- చొరవ తీసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకులు
- మిల్లర్లు, కూలీల మధ్య ఫలించిన చర్చలు



తహసీల్దార్ పాపారావుకు ఒప్పంద పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

మందస: మండలంలో మిల్లర్లు, కూలీల మధ్య వేతన ఒప్పందంలో నెలకొన్న సమస్య కొలిక్కి వచ్చింది. ఈ సమస్య వలన రైతుల ధాన్యం కళ్లాల్లోనే ఉండిపోవడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు చొరవ తీసుకొని సీఐటీయూ నాయకులు, కార్మికులు, తహసీల్దార్ బడే పాపారావు, సర్పంచ్‌లతో శుక్రవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కళాసీలు, మిల్లర్లు మెట్టు దిగకపోతే రైతులకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. రైస్‌మిల్లుల మూతతో మిల్లర్లకు ఆదాయం ఉండదని, అదేవిధంగా కార్మికుల ఉపాధి లేకుండా పోతుందని చెప్పారు. వేతన ఒప్పందం ప్రకారం 17శాతం పెంచుటకు ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో నిర్ణయానికి వచ్చారు. ఒప్పంద కాలపరిమితి రెండు సంవత్సరాల పాటు ఉంటుందని అంగీకరించారు. కార్మికులకు చెల్లించాల్సిన ఎరియర్స్ కూడా ఏప్రిల్‌లో చెల్లించడానికి యజమానులు అంగీకరించారు. దీంతో మిల్లులు తెరుచుకోవడానికి సిద్ధమవుతున్నాయి. కళ్లాలు, పొలాల్లో ఉన్న ధాన్యాన్ని రైతులు రైతు భరోసా కేంద్రాలకు ఇవ్వడానికి మార్గం సుగమం అయ్యింది. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, పితాతొళి, మూలిపాడు, మందస, వీజీపురం, కుంటికోట, బీఎస్‌పురం సర్పంచ్‌లు చింతాడ గణపతి, గుసిరి వెంకటరావు, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, దుంపల వైకుంఠరావు, దుంపల వైకుంఠరావు, రట్టి లింగయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిస్టు బాపూజీ, సేనాపతి ఈశ్వరరావు, మిల్లు యజమానులు, సీఐటీయు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో సంక్రాంతి సందర్భంగా రాజరాజేశ్వరి తెలగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రూప్‌సుందర్, పుట్టా లోకు, వాసు, అప్పారావు, శ్రీనివాసరావు, బాబి, భాస్కరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే లయన్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా పలాస కాష్యూ లాండ్ లయన్స్ క్లబ్ సభ్యులు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో అట్టాడ మాధవరావు, సత్యారావు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

5కే రన్ పోటీలు నేడు

పలాస: మండలంలోని రంగోయి గ్రామంలో శనివారం ఉదయం 6 గంటలకు నియోజకవర్గ స్థాయి 5కే రన్ పోటీలు నిర్వహించనున్నట్లు ఉద్దానం ప్రాంత విద్యాభివృద్ధి వేదిక అధ్యక్షుడు ఇసాకోటి జోగారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు.

క్రీడాస్ఫూర్తి చాటాలి



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తి చాటాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని దండుగోపాలపురంలో జి.రమేష్ మాస్టారు జ్ఞాపకార్థం జరిగిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బావనపాడు, పలాస జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో బావనపాడు విజేతగా నిలిచింది. క్రీడాకారులకు ట్రోఫీని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.సతీష్, పి.రామకృష్ణ, నక్క భీమారావు, మార్పు అశోక్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు శ్రీకారం

టెక్కలి రూరల్: రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీసులు సరికొత్త మార్పునకు శ్రీకారం చుట్టారు. ట్రాఫిక్ నిబంధనలు, పోలీసు చట్టాలు వంటివి ప్రజలకు తెలియజేయడానికి లైడ్ స్పీకర్లు ఏర్పాటు చేశారు. స్థానిక ఇందిరాగాంధీ జంక్షన్ వద్ద శుక్రవారం రాత్రి టెక్కలి ఎస్‌ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేశారు. ఈ లౌడ్ స్పీకర్లు వలన రద్దీగా ఉన్న సమయంలో అక్కడ ఉండే ట్రాఫిక్ పోలీసు అతి సులువుగా ట్రాఫిక్‌ను క్లియర్ చేయగలరని పేర్కొన్నారు. స్పీకర్లను పోలీసు ఉన్నతాధికారులు శనివారం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.



ఇందిరాగాంధీ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన లౌడ్ స్పీకర్లు

రహదారి భద్రత సామాజిక బాధ్యత



కంచిలి: ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



కవిటి: టోల్‌ప్లాజా వద్ద కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కవిటి: జాతీయ రహదారులపై ప్రయాణికులు రహదారి భద్రతా ప్రమాణాలు పాటించడం సామాజిక బాధ్యత అని కరాపాడు టోల్‌ప్లాజా నిర్వాహకులు తెలియజేశారు. మూడో రోజు రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ప్రయాణికులు, ద్విచక్ర వాహన చోదకులకు రోడ్డు నిబంధనలపై కరపత్రాలు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టోల్‌ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

కంచిలి: రోడ్డు ప్రయాణంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని జాతీయ రహదారుల నిర్వహణ చేపట్టే సంస్థ టీబీఆర్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది పేర్కొంటున్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని సంస్థ సిబ్బంది ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమంలో రోడ్ భద్రతా సూపర్‌వైజర్ బేసి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు సంక్రాంతి కళ



టెక్కలి: మట్టి కుండలు కొనుగోలు చేస్తున్న గ్రామీణులు



నందిగాం: పెద్దతామరాపల్లి పాఠశాలలో భోగి మంటను వేసిన దృశ్యం

మార్కెట్లకు శుక్రవారం సంక్రాంతి కళ సంతరించుకుంది. గ్రామీణ, పట్టణ ప్రజలంతా సామగ్రి కొనుగోలుతో కిటకిటలాడాయి. వస్త్ర దుకాణాలు, మట్టి కుండలతో పాటు మహిళలు గాజుల కొనుగోలుతో సందడి నెలకొంది. అలాగే పలు పాఠశాలలు, కాలేజీల్లో ముందస్తు సంక్రాతి వేడుకలు నిర్వహించారు.



కాశీబుగ్గ: కాశీబుగ్గలో కుండలు అమ్ముతున్న దృశ్యం

- సాక్షి నెట్‌వర్క్

అపూర్వ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కవిటి: మండలంలోని బొరివంక జెడ్పీహెచ్ స్కూల్‌లో 2004-05 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా అప్పటి ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. నాటి అనుభవాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.